


# ఆదర్శ శిఖరాలు

(ఏకాంకిక- ఉపరూపక వికారం)

తూమాటి దోణప్ప

అంకితం : మహాకవి గురజాడకు

( రంగంమీదికి వచ్చేవారు )

బారిష్టరు పార్వతీశం
గిరీశం – పార్వతీశంగారి నేస్తం
వెంకటేశం – గిరీశంగారి అంతరంగిక కార్యదర్శి
నటేశం – హోటలు సర్వరు
చంచలం – పార్వతీశంగారి కూతురు

స్థలం : వాల్తేరులోని వొక హోటలు గది
కాలం: 1952 డిసెంబరు ప్రాంతాలు

(తెర లేచేముందు శ్రోతలు వగైరా ప్రేక్షకులకు ఒక ఇరాయనామా)

ఎవళ్ళనీ దృష్టిలో వుంచుకుని వుడికించటానికి చేసిన వుద్యమం కాదిది. వుడుకుమోతనంతో చేవుద్దంకించి వుంటావని ఘోరంగా వులికిపడేవాళ్ళు గుమ్మడికాయల దొంగలవటమే అవుతుంది. నా వూహాంచలాల్లో రూపొంది పెంపొందిన దృశ్యమిది. కాలం పరదాని వొత్తిగించి మనపెపకటి పరదార్లను సరదాగా దర్బారుకు రప్పించటమే దీని లక్ష్యం. పెద్దల్ని వెక్కిరించినాననీ, ధిక్కరించినాననీ నా మీద కారాలూ మిరియాలూ నూరకండి. వుత్తినే హైరానా పడకండని అందరికీ అంజలి !

—రచయిత

[రంగాలంకరణం ; వాల్తేరు హోటలులోని వొకగది. యెడమవైపు ద్వారం. యెదురుగుండా కిటికీ. మధ్యగా గుండ్రని బల్ల. దాని చుట్టూరా నాలుగుకుర్చీలు. బల్లమీద టెలిఫోను. టేబిలుఫాన్. న్యూస్ పేపరు, ఇంకా కొన్ని కాగితాల దొంతరలు. బల్లకువెనకాల కిటికీకి దగ్గరగా దోమతెరతోటి మంచంమీద సగంచుట్టిన బెడ్ హోల్డాలు. కుడిదిక్కుని నిలువుటద్దం తోటి టాయిలెట్ టేబిలు. దీనికానుకునే పేముతో అల్లిన పడకుర్చీ.]

తెరలేస్తుంది. దూరంగా యూనివర్సిటీ టవర్ క్లాక్ కొట్టిన ఏడుగంటలు వినిపిస్తాయి. హోటలురేడియో అర్థంకాని గొణుగుడుతో రొదచేస్తూంటుంది. ఓ కుర్చీలో కూచుని బ్యారిష్టరు పార్వతీశం యిడ్లెను మెయ్యటం దాదాపు పూర్తిచేసి ప్లేటులో చెయ్యికడుక్కుని మూతితుడుచుకుంటాడు. మామూలు వేషంలో వుంటాడు.

పార్వతీశం : నటేశం, బోయ్ ! వారేయ్ నటేశం !

నటేశం : (ప్రవేశిస్తూ) యస్సార్.

అంత వేళనా ?

పార్వ : ముందిప్లేట్లు తీసేయ్‌వోయ్ !

వకేశం : అలాగే సార్ (ప్లేట్లు తీసుకుని నిష్క్రమణం)

గిరీశం : (స్టాలిన్ పొగాకు గొట్టాం ఊదుతూ) గుడ్మార్నింగ్ మాస్టర్ పార్వతీశం !

పార్వ : హల్లో మిస్టర్ గిరీశం. రండి కూర్చోండి. (కుర్చీ చూపెడతాడు) వోరేయ్ వకేశం ! బోయ్ ! ఎక్కడ చచ్చావురా శాల్తీ ?

గిరీశం : (కుర్చీ టేబిలుదగ్గరగా లాక్కుని కూచుంటాడు)

వకేశం : (ప్రవేశం: రెండు గ్లాసుల నీళ్ళు తెస్తూ) ఇదవస్తున్నా. కాండమాయిరి సార్ !

పార్వ : కాంతమేమిటోయ్ కాంతం. పీ కార్డం. వెళ్ళి ఒడ్డించుకురా.

వకేశం : సాంబార్లా, చెప్పండా ?


పార్వ : రెండూ. క్విక్.

వకేశం : యిరండు పిలేట్సుదా సార్ ?

పార్వ : అబ్బబ్బ ! అన్ని క్రాస్ క్వెశ్చన్స్ వేస్తుంటేనే ఇద్దరు పెద్ద మనుషులు కూచోటం.

వకేశం : అమా. యిరండు జనం దా ఉండాది. గొంజెం లేటవుతుంది సార్ !

గిరీ : అట్టే అవసరంలేదండీ. అన్నీ నిదానంచేసే వచ్చును.




పార్వ : అయితే, రెండు స్ట్రాంగ్ కాఫీ పట్రావోయ్ !

వకేశం : శీక్కిరం తెస్తును సార్. (నిష్క్రమిస్తూ జనాంతికంగా) తెలుంగు వాళ్ళకి నిండాకోపం !

పార్వతీశం : యూనివర్సిటీ రజతోత్సవాలన్నీ భారీయెత్తున జరిగాయి కదండీ. మా ఆంధ్రలోని పురానా జనాభా అంతా ఇక్కడ పోగట్టుకుని వాలిందనుకోండి.

గిరీశం : మరి. పరిషత్తంటే అందరికీ అభిమానంగదండీ చెప్పేది నంబి పాయింటైనా. ఆ మాత్రం అభిమానం వాలకటో మస్నట్టు నటించకపోతే ఎలాగా ? దటీజ్ పొలిటిక్స్.

పార్వతీశం : ఆంధ్రవారోత్సవాలున్నూ అదే యెత్తున జరుగుతున్నాయండి. మీ ఉపన్యాసం యెలుగేదేదా. ఏదీ, ఈ ప్రోగ్రామ్ వాసాంతంగా... ఈ హోటలు ప్రొప్రయిటర్ ముద్ర యేరే–

వకేశం : (రెండు కాఫీలు ట్రేలో తెచ్చి, టేబిలు మీదవుంచి) సుబ్బయ్యార్ దా అండి కాఫీ యిప్ పిచుదా వూద్సిం డ్రు సార్.

పార్వతీశం : పిచ్చేసేటోయ్. పిచు. నీ మొహం !

వకేశం : పిచండీ, పిచు, మినర్వా పిచు.

పార్వతీశం : వోవ్, బీచా. హృదయమే పిచ్చెక్కేసేటోయ్. సరే నువ్వెళ్ళు

వకేశం : ఇప్పుడుదా పిచులో నిండా నష్టాక్కియం (నిష్క్రమణం)

పార్వతీశం : (కాఫీ చప్పరించి, మొగం చిట్లించి) స్వతంత్రం వచ్చాక కాఫీ వాసన పడిపోయిందండీ.

గిరీశం : చింతపిక్కల తినాల వాటా ఎక్కువయ్యింటుంది.

పార్వతీశం : (సిగరెట్టు వెలిగించి) నిన్న సత్యరాజాచారి ఉపన్యాసం ఎలాగుందీ.

గిరీశం : దబ్బచ్చిత్తడినం కొమక్కాస్తుంటుంది. అంతా పౌరాణికా ! యమగోలుగంటే నమ్మండి. ఆ మీటింగుకు నేనే ప్రెసిడెంటయ్యుంటే చెంకట్టుకొని కుర్చీలో కూలేసేవాణ్ణి.

పార్వతీశం : చక్కగా చెప్పారు. మీటింగుకు వచ్చి తీరాలని చంపుకు తిన్నారు. తీరా మొదటి వరసలో కూచుని మధ్యలో లేచిపోవటం బావుండదని చచ్చినట్టు కూచున్నాను. లేకుంటే–ఆనిక యేడుస్తాడు దౌర్భాగ్యుడు. బంవంతవు బ్రాహ్మణార్థం

గిరీశం : చివ్వరిదాకా కూచుని దండకమంతా విన్నారన్నమాట !

పార్వతీశం : సూబ్బరంగా. వినకుంటే వొదులాడా. ఆ జిడ్డుగాడు. దిక్కుమాలిన స్టేజంతా కంపల్సరీగా వినాల్సివొచ్చింది. అయితే మీరు గైరుహాజర్ కాదుగదా ?

గిరీశం : అహాఁ సంగోపహాజరు. ఇష్టమొచ్చినట్టు దెక్కయ్యుద్పాని పెనగాలి కూచున్నాను. ఈ జిగటగాడు–జలగలా అంటించుకునే సరికి పెల్లిగాలేవాను బజారుకో జరూరుపని ఉండి మధ్యలోనే జారుకున్నా. క్లబ్‌లో చతుశ్శతి రామాయణ పారాయణానికి హాజరయ్యానులెండి.

పార్వతీశం : సరేకాని, బీచ్‌కెళ్లారా ?

గిరీశం : అఁ అంత హుషారుగా వుండదు సుమండీ. మరి నాకుమల్లే ఆ జంటాబంటలు అపురూపం. అన్నీ గబ్బిలాయి మొహాలు.



పార్వతీశం : ఎలా వుందంటారు వాతావరణం?

గిరీశం : దివ్యంగావుంది. దోమలబలిం పిక్కలు మాత్రం తక్కువ.

పార్వతీశం : మరి, విజయనగరమను కున్నారా?

గిరీశం : పాములైతే మాలావుంది. ఇళ్ళ కొద్దీ వుంటాయట.

పార్వతీశం : 'పాములేని ఇల్లు వాస్తులో లేదు, విశ్వదాభిరామ వినుర వేమ.'

గిరీశం : చక్కగా అన్నారు, ఆ కవి యువరోగాని. By the by మాటల్లో మర్చిపోయాను. రాత్రేంజరిగిందో విన్నారా?

పార్వతీశం : యేమిటి. యేంజరిగింది? ఎక్కడైనా దొంగలుపడ్డారేమిటి? క్యాంపులో దొంగలభయం ఎక్కువేనట!

గిరీశం : మహా చాంగమ్మత్తయిన తమాషా జరిగిందిలెండి.

పార్వతీశం : యేమిటో, ఆ తమాషా. చెప్పెప్పు క్రియేట్ చెయ్యక చెప్పుదురూ!

గిరీశం : చాలులేస్తా. నేనూ, మారాజు సాహేబా, పుష్పాలంకి వెళ్ళినపుడు ఆయన తన హంగులమటూ, కాళ్ళకి పారాణి, మొగానికి పసుపూ ఇవీ చూసి అమ్మాయిలు గొల్లుమన్నారు. తుమ్మలామరి. హాకొంచిపిచ్చిన పంత ులు అంతవులా బెదిరిపోతూ ఉంటే. వాళ్ళెందుకు నవ్వాలని ఈవిడను మాట. నవ్వక ఏడుస్తారండీ. అబ్బాయిల్లాగా అమ్మాయిలూ దరిమీదకి రావడం, పందాలేయడం — ఇవీ ఈవిడకి నచ్చలేదట. ఎంచక్కా చెమ్మా చెక్కా — తొక్కుడుబిళ్ళా — వైకుంఠపాళీ ఆడుకోవాలిగాని మేజా వాడిల్లోలాగా ఎందుకొచ్చిన వేషాలని ఈవిడ సిద్ధాంతం.

పార్వతీశం : ఇంతకీ అసలు సంగతి మానేసి, అమ్మాయిలవేపు వకాల్తు పుచ్చుకుంటున్నారు.

గిరీశం : అదే మనవిచేస్తున్నాను. ఆ ఏతుమతమల బూటకోటి నరన సెపివ ఈవిడా—అంటేకుంటే నా దిగ్గిటీకి యిన్నళ్లని నేనూ. పసుపూ పారాణి మినహాయిస్తే ఫేస్‌పౌడర్ పచ్చినా ముట్టని మొండి తేసి కూచుంది.

పార్వతీశం : చిన్న ప్రణయ కలహం నాటకి వెలరేగిందనండి!

గిరీశం : Exactly that అతిథులందరికీ మొదట IATC ఖాళీ చేసి ఇచ్చారు. రాత్రి నాటకాలుచూసి పని పడిన్నరకి టవకి వచ్చాము. అయ్యర్ పంపిన క్యారీర్ మా కోసం ఎదురు చూస్తోంది. జానా రాణీగారు అరుబైట వరండాలో పక్కవేసుకుని మోకాలి ముడిచి ముక్కుచీది సత్యభామలా ముసుగెట్టుకుంది.

విశ్వకళాపరిషత్తు ఆంధ్రభాషా సమితివారిచే ఉత్తమ రచనగా ప్రథమ బహుమతి నందిన ఏకాంకిక యిది

పార్వతీశం : మీ శివ్యవ్యవథం?

గిరీశం : వెంకటేశంగారా? వాళ్ళ అగ్రహారంనుంచి యింకోనస్తే వాళ్ళ వెంట సింహాచలం వుడాయించారు లెండి. తళగజగజ వణికిస్తున్నా చాలమంది పిల్లలు దండయాత్రకి రుసుసుకుని పరుగెడాలనే ఆశ్రయిస్తున్నారు.

పార్వతీశం : మంచి రసకందాయప్పట్టు! పేచీలా, కీచులాటలూ వుంటేనే ప్రణయం మా మజాగా వుంటుంది. లేకపోతే చప్పచప్పగా ఇంకేం మీరు శ్రీకృష్ణులవారై సత్యభామ అలక తీర్చవుంటారు.

గిరీశం : అబ్బే! అంత తేలిగ్గా లొంగిపోయే ఘటమా యిది నేనూ మరింత బిర్ర బిగిసి దూరంగా పిచాణా వనిచాను. అరుబైట అందులో వెన్నెల రాత్రి. అప్పుడే వుదయిస్తూ వున్న చంద్రుని కిరణాలు సముద్రం మీద పడి అంతా పాదరసమ్ముద్దలావుంది. చాలా హాయిగా తీయని వూహాలను రేపే హుషారైన వాతావరణం. 'దూరాన తారాజిక్కే రాయి దౌనో' అనే యేకపాట దూరంనుండి వినిపిస్తున్నది.

పార్వతీశం : అబ్బ! మరీ నన్నెప్పుడి ఇంత ప్రెసిపిటేట్ చేస్తే యెలాగండీ వేగిరం చెలవియ్యండి.

గిరీశం : మనవిచేస్తా. నేపథ్యం అంతా పసందుగా రమ్యంగా తయారైతేనే గాని అసలు రంగం రక్తికట్టదు. యెప్పుడో నిద్రపట్టేసింది. మాంచి నిద్దట్లోవుండగా చటుక్కుని మెలకువ వచ్చింది. మొగం మీద ఘుమఘుమ వాసనలతోటి జత్తు—కంఠానికి మృణాళ బాహువులు పెనవేసికొని వున్నాయి. నిజంగా నా వొళ్ళు పులకరించిందంటే నమ్మండి.

పార్వతీశం : మీరంటూవుంటే నా వొళ్ళు పులకరిస్తోంది. ఆ వ్యక్తి జిల్పమ్మా దేవిగారై వుంటారు.

గిరీశం : చిత్తం. అలకతీరి నా సంస్థం మొక్క వచ్చిందనుకొన్నా. తడిమి చూద్దునుగదా జిల్పమ్మే. ఆదరాన హృదయానికద్దుకున్నా. గుండెనే గంగా కొట్టుకుంటోంది. ఆ వేడి నిటూర్పులు నాలో చెప్పని కోరికలని రేకెత్తించనయ్. ఇంతగా ఏరా యేమిటని అడిగాను.

పార్వతీశం : అమాయక హృదయం! కలత నిద్దర్లో కలవరించుకుంది కామోసు!

గిరీశం : షహా! సాంతం వినండి. తనపంతం చెల్లలేదనే కోపం తీరకా, కునుకురాకా — పక్కమీద అటూ ఇటూ దొర్లుతూవుండగా యేదో

చేతికి మృదువ్‌గా .... చల్‌ల్‌లగా తగిలిందట. మిరపపళ్లు నేనే అలక తీర్చటానికి వెళ్ళి బతిమాలుకుంటు న్నావని విసురుగా విసిరి కొట్టిందట నా చిలక కొనికళ్ళనిప్పి చూస్తే తన కళ్ళనే తాను నమ్మలేక పోయిందట.

పార్వతీశం: వాఫ్ అదా! యమ డో రొంగవెళ్ళ వయ్యిందాలి అంతేనా!

గిరీశం: కాదు. పామండి. పసుపుబాము!

పార్వతీశం: ఓహ్ మై గాడ్, పామే! ప్రమాదం దాటిపోయింది గదా!

గిరీశం: మరేం భయంలేదులెండి ఆపాట్న పక్కవా లి-వాక్క దెబ్బనవచ్చి నన్ను కావిలించుకుందట.

పార్వతీశం: బావుంది సరసం! ఇంతకి ఫణిరాజా మీ ప్రణయ కలహాన్ని తీర్చాడు

గిరీశం: అందుకని, యీ హృదయమే జన 'వివేక విన్యాస'ం మార్చాం.

పార్వతీశం: సన్యాసగాదండీ వివేక విన్యాస!

గిరీశం: అలాగా బ్రహ్మచారుల మఠాలు కాబట్టి సన్యాస అనుకున్నానండి.

(టెలిఫోను మోగుతుంది)

పార్వతీశం: (రిసీవర్ అందుకుని) హల్లో-యువరా! మాటాడుతుంది! బ్యారిస్టర్ పార్వతీశం! యెవరూ! చంచలం! నువ్వా వుండు, వుండు (గిరీశంతో) మా అమ్మాయండి చంచలం యే వి ఎన్ కాలేజిలో బియ్యే చదువు తోంది. (ఫోనులో) మొటి • విల్లేదు Busy engagement. However I will try to see you to day (గిరీశంతో) మా చంచలా వోసారి వాళ్ళ హాస్టలుకు రమ్మంటోందండీ. యింతదూరం వొచ్చి మొగిం చూప కుండా పోతే చిన్న బుచ్చుకుంటుంది. తల్లిలేని పిల్ల మా మారాం చేస్తుం దండీ!

గిరీశం: మారాం చేసిందంటే ముద్దేనండి. జనకు వెళ్ళి దుసులుగార్ని వసా నండి (గొడ్డం పీలుస్తూ నిష్క్రమణం)

పార్వతీశం: (ఫోనులో) యివాళ నా వుపన్యాసం వుంది. కొద్దిగా ప్రిపేర్ కావల్సుంది. మళ్ళీ వుపన్యాసానికి వచ్చేస్తానంటావా! అయితే వొచ్చేయ్. యేమిటి. పిక్నిక్ పార్టీ ఉందా. ఐతే నీ యిష్టం (రిసీవరు క్రింద పెట్టే స్తాడు)

వెంకటేశం: (పుస్తకాలతో ప్రవేశం. పార్వతీశం పేపరు తీసి చూస్తుం టాడు)

నమస్కారమండీ మేష్టరుగారూ!

పార్వతీశం: వాహో, నువ్వటోయ్, వెంకటేశం! యెప్పుడొచ్చావ్!

వెంకటేశం: యిప్పుడేనండి.

పార్వతీశం: సింహాచలం వెళ్ళావుట. మొక్కుబడిగాని వుందిందే

వెంకటేశం: అబ్బే. గిరీశంగారి తమ్ముడికి మొక్కుబడి వుంటే, మా పూరి కొండలబ్బు తోడుగారమ్మంటే సరదాగా వెళ్ళేనండీ!

పార్వతీశం: అతగాడెవరూ!


For all major & minor repairs of your Cars, Trucks & Tractors

For Recalibration etc., of your Deisel Fuel Pumps. Pumps are calibrated on the Latest Model "Mogurt EL-DI" Machine.

PLEASE CONTACT

*With best compliments from :*

SRINIVAS AUTOMOBILES

Sub Dealers :

AMBASSADOR CARS & HINDUSTAN TRUCKS

BHIMAVARAM

(W. G. Dt.)

Phone No. 391 Grams : 'CARS'

వెంకటేశం : మా అగ్రహారమే గొప్ప వంశ సంస్కర్త. పెళ్ళిళ్ళ బ్యూరో ఒకటి పెట్టాడు. పన్నోమాట పెళ్ళీడు వొచ్చి కట్టతప్పిన అరడజన్ ఆడ కూతుళ్ళు నెత్తిమీద కూచుని సవారీ చేస్తుంటే — పోరాకాయలేక యీ బ్యూరో ఒకటి సృష్టించాడు. ఎన్ని వేషాలు వేసినా వాళ్ళకి పెళ్ళి చేయ లేక ఛస్తున్నాడు బ్రాహ్మడు.

పార్వతీశం : అవును మరీ. కట్నాలూ కానుకలూ చదివించాలా?

వెంకటేశం : ఆ కట్నాల మార్కెట్ చాల గందరగోళంగా ఉంది. గిరాకీ మాట ఎలావున్నా కొనుగోలు శక్తి తగ్గిపోయింది. కట్నాలు పుచ్చుకోకూడదని బోర్డుమీదకెక్కి — బల్లలు విరగ్గొట్టి బాకాలూదే ఆదర్శ విద్యార్థులు యూనివర్శిటీలో పండి నిండీ శిక్షితులై వున్నారని తెలిసి యింత దూరం కాళ్ళీడ్చుకుంటూ వచ్చాడు! పత్తేగాలం పట్టం కాకపోతే కట్నాలు పుచ్చుకోకుండా పుస్తె కట్టడానికే పుణ్యాత్ముడు టార్చేసి సెర్చి చేసినా ఒక్కడూ వుండడని వారీ సర్చి థీసిస్ కావాలంటే నా ఇండెక్స్ రెఫర్ చెయ్యొచ్చు.

పార్వతీశం : నువు చెప్పిందంతా నిజమే. అయితే చదువుకున్న అల్లుళ్ళు గాకుంటే — యితర్లు పనికిరారు కామోసు మీ సంస్కర్తకి.

వెంకటేశం : అట్టే ఆయనకేం పట్టింపు లేదండీ. యీ కాలపు అమ్మాయిలు పిలక బ్రాహ్మణ్ణి పెళ్ళాడుతారా అనేదే ఆయన ధర్మ సందేహం. యెంత లేదన్నా యీ సందేహాన్ని కొట్టి వెయ్యలేం గదా! కనీసం క్రాపింగైనా వుండకపోతే చూస్తూ చూస్తూ పిలక విగ్రహాల్ని, పంచెకట్టు శాల్తీల్ని పెళ్ళాడ్డమంటే నామోషీ కాదండీ!

పార్వతీశం : అదా సంగతి. మరి అన్ని లక్షణాలు వున్నయ్. నువ్వేమైనా బేరం మాట్లాడలేదూ?

వెంకటేశం : (నవ్వుతూ) మా బుజ్జమ్మక్కా ఎప్పుడో పెళ్ళి చేసుకుంది గదండీ.

పార్వతీశం : సంస్కారంలో ఈ బాధ సంకూడా తగలకిందీ?

వెంకటేశం : మా గిరీశంగారే నా గూర్చి పెటిల్ చేస్తానంటున్నారు.

పార్వతీశం : ఆయనపెటిల్ చెయ్యటమేమిటి? ఇదేం దొండకాయల బేరమా, బెండకాయల బేరమా. కుదిర్చి పెట్టడానికి. యింతకీ వ్యక్తి స్వాతంత్ర్యాన్ని గురించి మీ గురువు గారికి యెంతో గురివుండేదే.

వెంకటేశం : ఔను. అవి లేట్ ప్రభుత్వం రాజులు. దేవుడితో సైతం దెబ్బలాడే ధీమా వుండేది. స్వతంత్రం వచ్చాక ఆయన భావాలు అన్నీ అమాంతం మారిపోయాయి. కొత్త సర్కారు హయాంలో సరికొత్త భావాలు వుండాలట. పవ మహోత్సవంలాంటి శతవర్ష ప్రణాళికలు చూచి గిరీశంగారు పకత్ మారిపోయ్యారు. అడుగు కొక్కరంగూ — గడియకో విధంగూ మార్చటం పక్కా రాజకీయవేత్త లక్షణమట. పోలిటిక్స్ అంటే పేచీ ఫిరాయించటమేనని ఆయన నవీన సిద్ధాంతం!

పార్వతీశం : యేతా వాతా — గిరీశంగారు చెయ్యి చేసుకునేదాకా యే గిరాకీ తగిలినా పక్కకి గిరాటేస్తూ కూచోవల్సిందే గదూ! సొంత అభిప్రాయాలు వుండాలోయ్!

వెంకటేశం : (మౌనం వహించి ఏదో చెప్పాలని సంకోచిస్తుంటాడు)

పార్వతీశం : యేమంటావ్! నువ్వేం చిన్నవాడివా చితకవాడివా. పైలా పచ్చీసులోవున్న వాడివి నీ బాగోగులు నువ్వే నిర్ణయించుకోవాలి గాని, యెవరో చేసిపెడతారని యెదురు చూడ్డం మంచిదిగాదు.

వెంకటేశం : (జంకుతూ) .... మీరు మరో విధంగా ....


జయశ్రీ

మాసపత్రిక

చందా వివరాలు

సం॥ చందా 15—00

ప్రత్యేకసంచికతో

ఆరుమాసాలకు " 8—00

విడిప్రతి 1—00

ఇతర వివరాలకు:

సర్క్యులేషన్ మేనేజర్

జయశ్రీ

సచిత్ర మాసపత్రిక

విజయవాడ—2.


పార్వతీశం : జంకెందుకోయ్ నా దగ్గర. మన రాజ్యాంగం వాక్ స్వాతంత్ర్యం అందరికీ ప్రసాదించినపుడు దాన్ని వుపయోగించుకోకుండా వూరగాయ జాడీల్లో వూరవేయరాదు. నిరభ్యంతరంగా మాటాడు.

వెంకటేశం : (నసుగుతూ) మరేనండి... ఒకమ్మాయిని —

పార్వతీశం : (మధ్యలో అందుకుని) లవ్ చేసివుంటావు. మంచిదనే. లవ్ అనేది చాల మంచి వ్యవహారం. మేము పాత ఖాతాదార్లమేగా. నీ వయస్సులో మమ్మల్ని పట్టగ్గాలుండేవ్ కావు గిరీశంగార్నడుగూ మన ప్రణయగాథలు కొన్ని వినిపిస్తారు.

వెంకటేశం : మొదట్లో ఆ అమ్మాయిని లోయ తోటలో చూశానండీ. మొదటి చూపులోనే మనసులు ....

పార్వతీశం: అహహాను లవ్ అట్ ఫస్ట్ సైట్ అని ఊరికే అన్నాడా కవి గాడు.

కాంతా కనకాలపై కన్నుబడిందంటే

ఇహ చెప్పాలా? ఇక మొన్నొక్కయిందీ?

వెంకటేశం: అదన్నొక్క మాపాలయిందండీ? తర్వా తర్వా తర్వాత్వాలపార్లు కల్పుకున్నాం-కలివె కలేనిమనసండీ ఆ అమ్మాయిది. మనసులు విప్పి మాటాడుకొన్నాం. నేనంటే వల్లమాలిన ప్రేమండీ!

పార్వతమ్మ: అంతకన్నా కలిసిందీ? అదృష్టవంతుడివి, అమ్మాయి అందచందాలు.

వెంకటేశం: అప్సరస అంటే నమ్మండి బొహీమియన్ గరల్ అని కాలేజీ కుర్రాళ్ళంతా భావకవిత్వం యేదుస్తున్నార్ట.

పార్వతీశం: అదృష్టవంతుడివి!

వెంకటేశం: పరిస్థితులన్నీ విడమర్చి విమర్శించుకున్నాం. పెద్దల ఆశీర్వాదమే తరువాయి.

పార్వతీశం: ఇంకేం శుభస్య శీఘ్రమ్ త్వరలో పప్పుదప్పళం పెట్టించూ,

వెంకటేశం: అక్కడే వుందండి అసలు చిక్కు...

పార్వతీశం: యేమిటా చిక్కు?

వెంకటేశం: అన్నీ తగాయిదాలేనండీ అవే పీక నొక్కుట్టున్నాయి.

పార్వతీశం: మీ పేష్టరు గారొప్పుకోరనా?

వెంకటేశం: గిరీశంగారా? యెంతమాత్రం గాదండీ.

పార్వతీశం: మరి మీ బుచ్చమ్మక్కయ్య పేచీ పెడుతుందనా?

వెంకటేశం: అహఁ దానికి నా పూచీలేదండీ. యేం అది వన్నెరిగితే మళ్ళీ పెళ్ళికి గిరీశంగారితో రాత్రోరాత్రి రామవరం తయారయిందా?

పార్వతీశం: ఐతే, చచ్చిసొరానవున్న మీ నాన్న కల్లో కన్పడి వీపు విమానం మోత మోగిస్తాడనా?

వెంకటేశం: అబ్బే. చచ్చివాళ్ళ సరదాలెవరిక్కావాలండీ బతికివున్న పెద్దల సలహాలు పాటించటానికే తలప్రాణం తోక్కొస్తూంటే--! నావే వన్నీ వకరప్పదిగా వున్నాయండి.

పార్వతీశం: సరీ. అమ్మాయివేపు—

వెంకటేశం: సరిగ్గా గుర్తించారు.

పార్వతీశం: అమ్మాయి తరఫు లేనేనా పెడుతోందా?

వెంకటేశం: అహఁ అమ్మాయి నేనంటే పడి ఛస్తుంది.

పార్వతీశం: పెద్దాల ఆటంకం వుందిగామోసు.

వెంకటేశం: అదేనండీ, వాళ్ళనాన్న యిదోగాని దేవాంతకుడులా వున్నాడు.

పార్వతీశం: కాదు, కూడదని కూచున్నాడా?

వెంకటేశం: ఆ యంతమాత్రం యిలాటి వాటికి పిళ్ళదని ఫైరై పోతున్నాట్ట.

పార్వతీశం: ప్రేమించుకుని పెళ్ళాడతామంటే అతనికేం రోగం?

వెంకటేశం: దారపం! చూడండి నాకేం అందచందా లేవా?

పార్వతీశం: ఓకేమోయ్ విశేషంలా వున్నావ్!

వెంకటేశం: డబ్బుసంగతి: కోర్టుకచేరిలకింద మానాన్న తగలేసింపోగా బోలెడంత ఆస్తివుంది. యిహ చదువా, అదో హాబీ కొంత డెఫిట్ పద్దు.

పార్వతీశం: పెధవచదువు! పేం వెలిగించామకామూ! పరదేశం వెళ్ళి బ్యారిష్టరియేద్చి వొచ్చినా వొటా బోటిగా వుంది మా వ్యవహారం. కావాలంటే యే కేంబ్రిడ్జి సీనియరో, యే మెట్రిక్కో పూర్తి అవుతే ఆ నోమూ నోచినట్లవుతుంది. తల్చుకుంటే అదెంతపనీ!

వెంకటేశం: నాగపూరు మెట్రిక్కా—ఆంధ్రా మెట్రిక్కా అని ఆలోచనండి.

పార్వతీశం: ఆంధ్రావాళ్ళు పుత్తినే హాసి విడిచెసి హడలెత్తించేస్తారటోయ్. నాగపూరే వియ్యం యీజీగా ప్యాసవ్వొచ్చు.

వెంకటేశం: ట్యూషనూ యేర్పాటుచేయిసాలెండి. యింతకీ చదువుకూ సంస్కారానికి ఏం సంబంధం చెప్పండీ!

మా అభిమానులకు, ఖాతాదార్లకు సంక్రాంతి శుభాకాంక్షలు



పార్వతీశం; అవుతే, గోటా బాగా సిద్ధం అయిందన్నమాట—

గిరీశం: (మాటలలోనే ప్రవేశిస్తూ) కుసీ వందేలకాః ఏమివాయ్ మెడియర్ బ్రదరిల్లా సొరకాయకోతలు కోస్తున్నట్టుందే

వెంకటేశ ; పెద్దలతో వరాచికాలాడుతావాగురూ।

గిరీశం; అయితే హస్కాలజీ కాదన్నమాట

పార్వతీశ : యేమండీ గిరీశంగారూ. మీ శిష్యోత్తముడు చాల చలాకీ ఘటం సుమండీ

గిరీశ౦; దేర్‌ఫోర్ వీడిబుద్ధి వికసిస్తోందన్నమాట.

పార్వతీశం; వికసించే వొకమ్మాయిని లవ్ చేశాట్ట.

గిరీశం; హారి వీడి సిగదరగా చేశాడూ అవ్వే.

పార్వతీశం; ఆవిడా వొప్పుకుందిట।

గిరీశం; బావుంది.

పార్వతీశం; భలేగడుసు వారండీ అలా లేదు. చూలూలేదు – కొడుకుపేరు సోమలింగం మనసులు మాత్రమే కలిశాయట. పెద్దలు సద్దిపికేటు ప్రసాదివేగా వీళ్ళకోర్కెలు నెరవేరెది. టెస్టిమోనియల్స్ బాగానే బనాయించాడు సుమండీ।


గిరీశం; మన యువకులికి సోడాబుద్ధి వుద్రేకాలెక్కువండీ– అసలే ఆంధ్రులారంభ శూరులా। అందులో ఇలాటి మాటు ప్రేమలో మునిగినవాళ్ళది అగ్రతాంబూలం।

పార్వతీశం; యెంతమాట। అన్నీ ఆలోచించుకునే దిగాడండీ.

గిరీశం: మీరు వెయ్యిచెప్పండి. లక్ష చెప్పండి. నమ్మకం నాకు యేకోశానా లేదు.

పార్వతీశం; వాళ్ళ అభిప్రాయాలను అంతతేలిగ్గా కొట్టివెయ్యకండి.

గిరీశం; హుం అభిప్రాయాలాటా। కుర్రవానమ్మా వీడికేం తెలుసండీ మహా ఆడది వోసారి యెందుకో




నవ్వితే తన్ను చూసే నవ్విందనీ తన్ను గాఢంగా ప్రేమించిందనీ పని పాటా మానుకుని భావకవిత్వంరాసి కాయితాలు ఖరాబుచెయ్యటం మామూలయింది. ఆడదీ తవలాగేమనిషి కాదూ? చూడకుండా, నవ్వకుండా వుంటుందా? యింతకీ ఆ అమ్మాయి యెరక్కుండా అగ్గిలోదూకటం బావో లేదు.

పార్వతీశం; అయితే మీరేమంటారండీ, అమ్మాయి తండ్రి పేచీపెట్టొచ్చనే అంటున్నాడు. అన్నట్టు. యేమోయ్, వెంకటేశం! అమ్మాయి మైనరా – మేజరా?

వెంకటేశం; మైనరేనండి.

గిరీశం; చూశారూ యెటొచ్చీ పిల్ల మైనరాయె– వాళ్ళనాన్న పేచీపుంటవేస్తుందా తొందరడి యేంచేసినా కొంపలంటుకుంటాయి వాళ్ళిద్దరూ జయిల్లో కలిసుండొచ్చు. మనం జాయింటుగా శంకరగిరి మాన్యాలు చలో।

పార్వతీశం: పేకాకోతాల్కి హద్దులుండాలండీ గిరీశంగారూ। మీకింత తల్లూ కప్పట్లు పనికిరాదు.

గిరీశ౦ : (సీరియస్‌గా) యిందులో పేకాకోతమేముందీ? యిది యే మాత్రం బెడిసి కొట్టినా కోర్టుకచేరివెంట తిరగటం. పోలీసుదేవళ్ళకి శతపత్రార్చనం– సహస్ర పుష్పార్చనం జరిపించటం– మరీకథ అడ్డం తిరిగిందా మన ప్రవేశం తప్పనిసరి తండ్రిచాటు పిల్ల యర్రగా బుర్రగా వుంటేచూసి యెరక్క వల్లోబడి వుంటుంది. వీడా గడియకో వేషం బనాయిస్తుంటాడు

పార్వతీశం; అమ్మాయిలు మాత్రం సీతాకోక చిలకల్లా సింగారించుకోటంలా?

గిరీశం; సితాకోక చిలకవైతే. వీళ్ళు వూసరవెల్లులు। గదిలో వొవేషం, కాలేజిలో వోవేషం షైరుకి మరో వేషం సినిమాకి ఇంకోవేషం: ఇక పడకవేషం వుండనే వుంది– పగటివేషగాళ్ళే నయం।

పార్వతీశం; ఆ చర్చంతా యెందుగ్గాని, యీ యువతరంలో లైవ్ మేట్సుని యెన్నుకుని ఆనందించటం ప్రేయసీ ప్రియులవంతు వాళ్ళకి సహాయ సానుభూతుల్ని యివ్వటం సంస్కారవంతమైన సమాజం కాబట్టి అఖిలాంధ్ర మహాజనుల సమక్షంలోనే.

గిరీశం: వెంకటేశానికి చీవాట్లు తగిలించి.

పార్వతీశం; పెద్దపేరు సంపాయిస్తామంటారు. ఆ మహాజనులు యేదనే అ మూడుముళ్ళు వేయించి—

గిరీశం; ముచ్చట చూదామంటారు.

అంతేనా? యిదేం బొమ్మలపెళ్ళా? నూరేళ్ళ కాపురం, వెయ్యేళ్ళపంటా!

పార్వతీశం; అయ్యో, నేను మటుక్కాదన్నానా? పెళ్ళిచేసుకునేది నేనూ మీరుకాదు భాగస్వాములిద్దరూ ఒప్పుకున్నాక మనం తప్పుకోవటం భావ్యం.

గిరీశం; ధర్మపన్నాలు వల్లించటానికే మండీ క్రియకు వొచ్చేపరికి అందరూ లుంటిపేరు కస్తూరి రకంవే

పార్వతీశం; అయితే, పరోపదేశానికె వంటారు పాండిత్యం?

గిరీశం: అక్షరాలా అంతే, చెప్పేనీతులకీ చేసే చేతలకీ యక్కడా పోటా పొందికా అనేది వుండదు దాన్‌దారి ఆదీ దీప్‌దారి ఇది.

పార్వతీశం; రెంటికీ సమన్వయంకుదుర్చుకున్నవాళ్ళో?

గిరీశం; లేరని నేనన్నానూ. అలాటి మహామహులు అరుదంటాను వుంటే బ్రహ్మరథాలు పట్టమూ? మాటవరసకి మీరే వున్నారు! మీ అమ్మాయిని పీకు లవ్‌చేశాడనుకోండి. మీరు బావుందంటే ఫరవాలేదు యిష్టపడక పోతే యేం చేస్తారు?

పార్వతీశం; కూతుళ్ళని కన్న యేతండ్రియినా యెగిరి గంతేసి పిలిచి పిల్లనిస్తాడు కించిత్తు తెలివివున్న వాడెవడైనా మహారాజులా వొప్పుకొంటాడు.

గిరీశం: ఔను, మరి మీకున్న ఔదార్యం ఆ పెద్దమనిషికు దొద్దూ?

పార్వతీశం: మరి మీరు బుచ్చమ్మాదేవిని లవ్‌చేసి యింటికి బందరామవరం రోడ్డు పట్టించటం అవధాన్లు నడిగేనా!

గిరీశం; అవిణ్ణి వొప్పించాను

పార్వతీశం: వొప్పించి లేవదీసుకుపోయానంటారు

గిరీశం; ఒరే. అబ్బీ మైనస్ మొహం పెట్టకోయ్ (ఖాళీపొగాకు టిన్నుతీసి చూస్తాడు) అలా బంకుపెళ్ళి వొస్తావండి. (నిష్క్రమణం)

వెంకటేశం; నామాటేం ఆలోచించారండీ!

పార్వతీశం: అదే కొరకరాని కొయ్యగా తూచుందోయ్ యెంచక్కా చిలకా గోరింకల్లాగా వుండాలనుకుంటే మధ్య యీ బావురుబిల్లి గాడెవడు.

వెంకటేశం; వాళ్ళ నాన్న బాగా చదువుకున్నవాడే నటండీ

పార్వతీశం: యెందుకూ? వాడిసిగ్గోసిరి. చదువస్తే వున్నమతి పోయిందిట! సరే, కంగారుపడకోయ్! నే చూస్తాగా ఆ అమ్మాయి చదూతున్నది యూనివర్సిటీ క్యాంపస్సులో నేనా!

వెంకటేశం; వుహూం,

పార్వతీశం; మెడికల్ కాలేజీ? లక్కీఛాన్స్.

వెంకటేశం; కాదండీ మేం మామూలుగా బసచేస్తున్న హోటలు చూశారూ? ఆ పక్కగానే వుందండి అమ్మాయిల హాస్టలు ఆ అమ్మాయి ఏవియన్‌లో చదూతుంటారండీ?

పార్వతీశం; ఆ వెన్నెల వినినిత్రి పేరు.

వెంకటేశం; [ఆలోచిస్తూ] పేరాండీ! బహు ముచ్చటగా వుంటదీ బొమలు ముడివేసి వెధవమెతురీ. మర్చిపోయానండీ ఏసీ-చ....చ....

పార్వతీశం; చౌడేశ్వరి.... చాముండికా—

వెంకటేశం; అబ్బే, నాజూకైనపేరేనండీ చం....చం.... నామటుకు శంపాలత అని ముద్దుపేరు!

పార్వతీశం; చంద్రకాంతం.... చంద్రకళా చంద్రప్రభా....

వెంకటేశం; కాదండీ.

పార్వతీశం; చంద్రరేఖా.... చంద్రమతీ ....చంద్రావతీ—

వెంకటేశం: ఉందండుండండీ అలాంటిదే

పార్వతీశం: చంపకం— చంపావతీ — చపల...?

వెంకటేశం; ఆం! చంచలం అండీ చంచలం యెంత చక్కటిపేరు!

పార్వతీశం: (కుదేలయిపోతాడు)

వెంకటేశం: (గమనించకుండా పారవశ్యంలో) చంచలం! ఆ చారెడేసి కళ్ళూ! ఆ సొగసైన పళ్ళూ! చూడండీ (పా. వెపుచూసి) మేవిటండీ అలా దిగాలు పడిపోతున్నారు.

పార్వతీశం: (సంబాళించుకుని) ఆం. ఏంవీ లేదోయ్ నాకు గుండె జబ్బుందిలే (కాస్త నెమ్మదిగా) సరే. ఆ అమ్మాయి ఎవరన్నావ్?

వెంకటేశం; చంచలం అండీ ఏ వి ఎన్ కాలేజిలో బియ్యే చదూతుంది.

పార్వతీశం. బియ్యేనా!

వెంకటేశం: ఆం. బియ్యే! వాళ్ళనాన్న పేరేదో కనుక్కోటం మర్చానండి. మైరావణుడని మాత్రం ఆ అమ్మాయి అనేది తమరు ఘట్టిగా ఆలోచిస్తే ఏదో తోచకపోదు. మీకున్న వుదార బుద్ధి అతనికుంటే యెంతబావుణ్ను వొట్టి రాక్షసుడండీ

పార్వతీశం: (యంత్రంలా) అవునోయ్!

వెంకటేశం; పదారణాల పరమఛాందసుడ నండి.

పార్వతీశం: (యధాలాపంగా) అవునౌను

వెంకటేశం: యేమంటారు?

పార్వతీశం; (విర్లిప్తతో) ఆం. అంతేలె

వెంకటేశం: ఆయన చదువెందుకండీ




దావనూ! ఆయన మేనల్లుడెవడో వున్నాడట యీ వూళ్ళోనే గుమస్తాగా వాడికి వ్యాలని యిష్టమట! సాయంకాలం సరదాగా షికారెడదామనుకుంటే ఆ గుమస్తా పీనుగు ఎస్కార్టులా కావలా కాస్తాట మనసు కలిసి మనువు చెయ్యటం మంచిదే నంటారా?

పార్వతీశం; నువ్వన్నది నిజమేనోయ్!

వెంకటేశం: పిల్లి కన్నూ, వాడూనూ రోజూ వొచ్చి వేపుకు తింటాట్ట ఆ చండాలుడు యింతకీ వాడిదేం తప్పు! ఆ ముసలిపీనుగెదో వాడిదే తప్పు తప్పంటారా కాదంటారా?

పార్వతీశం: పరధ్యానంగా తప్పేనోయ్!

వెంకటేశం: తప్పా తప్పున్నరా ఆ ముసలి గాడిదకి మీరైనా యింత గడ్డి పెడితే బావుణ్ణు.

పార్వతీశం: అదితిండి గాడిదా!

వెంకటేశం: మామూలు ధోరణిలో ఆ గాడిదే గాడిద గాకుంటే కంచర గాడిదలెండి చదూకున్నమూర్ఖుడు. నాతో నేస్తమేటని ఆ గుమస్తాగాడు ఆ అమ్మాయిని యేడ్పిస్తున్నాట్ట. మీరే చెప్పండి కచేరీక్లార్కు ముండాకొడుక్కి కాలేజి అమ్మాయినీ సరాసాటా? యీసారి వొంటరిగా కన్పించనీవాడు, చూపిస్తా నా తడాఖా. చేతులు సర్దుకుని వీపు ఇమ్నూర్ చేయించుకురావాలి వెధవ

పార్వతీశం: ఏమిటీ అని దిగాలుగా జూసాడు.

వెంకటేశం: క్షమించాలి ఆ గుమస్తా చపటాయి గ్యాపకమొచ్చి వొళ్ళు మర్చాను మా నాన్నలాగే నాదీ దూర్వాసకోపంలెండి. మీరే చెప్పండి నాకేం లోటని తోకల్లాగా అటూ యిటూ డిగ్రీలు దీపమాల లేపుగాని ఇంతకీ మా గిరీశంగారికే డిగ్రీలున్నాయిగనుక!

(ఫోను-గణగణ మంటుంది)

వెంకటేశం: (రిసీవరు అందిస్తూ) హల్లో ఆఁ. బ్యారిష్టర్ పార్వతీశంగారా — (పా. తో) మీరేనండి.

పార్వతీశం: ఆదుర్దాగా అందుకుని హల్లో యెవరు! ఆఁ నేనే మాట్లాడుతున్నది చం—నువ్వా యేమిటీ వస్తున్నావా? .. వొద్దు యిపుడు వొద్దు. వొంట్లో కులాసాగా లేదు సాయంకాలం నేనే వస్తాను.

వెంకటేశం; మీ ప్రోగ్రాం వుందిగదండీ, యీవినింగ్ యెలా వెళ్తారు?

పార్వతీశం: అవునౌను చూడూ.... యీవినింగ్ నీలుండదు అదేంటీ రాక తప్పదా అయితే వచ్చెయ్ వొద్దు వొద్దు.... రిసీవరు విసురుగా పడేస్తాడు

వెంకటేశం; అల్లా విసుక్కుంటున్నారు. any b•d news

పార్వతీశం; సర్దుకుంటూ అబ్బే యేం లేదోయ్.

వెంకటేశం: కుర్చీలో నల్లులు కుడుతున్నాయికామోను!

పార్వతీశం: అబ్బే యిది బగ్‌ప్రూఫ్ ఫర్నిచర్ వోయ్

వెంకటేశం: మరి మిమ్మల్ని, తీడిపాకం లా పట్టుకున్నావని....

పార్వతీశం: యేంతమాట? తలపగిలిపోతుందోయ్

వెంకటేశం: తలనొప్పా వుపన్యాసాలకొస్తూ ఎందుకైనా మంచిదని ముందు జాగరతకోసం పంట్లాంజేబులోకి చెయ్యి పోనిస్తూ ఒకడబ్బీ అమృతాంజనం పట్టుకొచ్చాను వెలికి తీసిఇస్తూ యింద పుచ్చుకోండి.

పార్వతీశం; అవసరంలేదోయ్ వోసారి అలా బయటికెళ్ళొస్తా అడుగులో అడుగువేసుకుంటూ నెమ్మదిగా నిష్క్రమణం.

వెంకటేశం: పడకకుర్చీలో కూలబడి పార్వతీశంగారు ఘటిసాయమే చేసారు. మాష్టరుగార్ని వొప్పించటం కష్టంగానే వుంది యీ కరటక దమనకలిద్దరూ తల్చుకుంటే ఎంతసేపు కాని వాళ్ళిద్దరూ రైలుపట్టాల్లాగ వెళుతున్నారు. రైలుపట్టాలు కలుస్తాయా?

---

వోల్డుక్లాసుమేట్ : వాట్ కవీ, యేమైనా వ్రాస్తున్నారా?
కవి: ఓ యస్, రెండు మూడు తాకట్లు, నాలుగైదు ప్రాంశరీనోటు.
వో. క్లా : పోనీ, లవ్ లెటర్సు!
కవి : అవి వుంటే కావ్య రూపమే దాల్చేవిగా!

---

అనంతరంలో కలుస్తాయని అంటాడు వా లెక్కల ట్యూటరు. యిక్కడికి అన్నీ పకడ్బందీగా నెట్టుకొచ్చాం. తరువాయే దిక్కుతోచకుండా వుంది. Think twice అన్నాడు తెల్లవాడు. కాని twice think చేసినా యీ సమస్య పరిష్కారమయ్యేట్టులేదు. అదిగో గిరీశం గారొస్తున్నారు విరహం మొహం పెట్టి కొంత దుఃఖం నటించాలి. కుర్చీలో జేరబడి రెండుచేతుల సందినా మొహం దాచుకుంటాడు.

గిరీశం : (రైలు యింజన్లా పొగవదులూ) యేమివాయ్ మెషియర్ షేక్స్పియర్. ప్యూజయిన బల్బులా మొహం మాడ్చేస్తున్నావ్?

వెంకటేశం; (తల పైకెత్తిచూసి మరీ అదే పోజులో)

గిరీశం : వోరి, మతాబా మోహమా? గతం చెయ్యదిరా?

వెంకటేశం : (ఆ పోజులోనే) శిష్యుడు చాల చిక్కుల్లోపడ్డాను గురూ! నా విషయం యెటూ తేల్చకుండా అనామతులో వుంచారు మీరు. దాంతో నా వుత్సాహం సగం చచ్చి వూరుకుంది. మేష్టరుగారు యీ క్వేటర్ మొహంపెడ్తే అన్యదా లబితగ్గలమా.

గిరీశం : వోరే అబ్బీ! లగువూ బిగువూ చూదామని కటిపి చూశాగాని. ఇష్టం లేకకాదోయ్ ఆ అమ్మాయినో వొదులుకు నితంతువు అనుకుంటాను.

వెంకటేశం : కాదండి, అనాఘ్రాత కుసుమం!

గిరీశం : యంగ్ మెయిడన్ యూమీన్! డటీజ్‌బాడ్ విడోమ్యారేజి చేద్దామని చూస్తుంటే నువ్విలా....(అని చప్పరిస్తాడు)

వెంకటేశం : క్రోధం ప్రకోపం హర సంహర!

గిరీశం : వెల్ మైడియర్ వెంకటేశం! కొంపదీసి యీ యూనివర్సిటీ అమ్మాయిన్నిగాని లవ్ చేస్తావేం ఏటి. అయితే యూనివర్సిటీ పీఠాధిపతులతో నామాట దక్కదు.

వెంకటేశం : మీ శిష్యుడలాంటికక్కుర్తి పని చెయ్యడులెండి.

గిరీశం : బతికించావ్. మీ లవ్ నాయకారబ్ధమా? నాయికారబ్ధమా?

వెంకటేశం : అమ్మాయే- ముందు చొరవ తీసుకుందండీ!

గిరీశం : భేష్! అలంకారికుల నిర్వచనం అక్షరాలా అతుక్కుపోయింది. అయితే అమ్మాయి మైనరంటున్నావు. రిజిష్టరీ చేదామంటే గార్డియన్ పెర్మిషన్ అత్యవసరం. అమ్మాయి యేమంటుంది?

వెంకటేశం : అమ్మాయిదేమీకాదు వాళ్ళ నాన్నే అడ్డు.

గిరీశం : ఆల్‌రైట్. పార్వతీశంగారేమన్నారు?

వెంకటేశం : ఆయనతో చెప్పి మనసిచ్చేశాను. తప్పక సాయంచేస్తా మన్నారు


గిరీశం : మరి, వాళ్ళనాన్న వద్దంటు దంటున్నావు:

వెంకటేశం : నిజంవే అతన్ని యెలాగో వొప్పించాలి.

గిరీశం : లేకుంటే మైనర్ దాటేదాకా వేచి వుండాలి. రెండే రెండు మార్గాలు. రెండో మార్గం యే గొడవాలేదు గదా, కొద్దికాలం వోపికపడితే యావత్తు కుదురుకుంటుంది.

వెంకటేశం : అలా అయితే బాగానే వుణ్ణు. యీలోగానే ఆ మూడుముళ్లూ వేయించాలని ఆ పెద్దమనిషి చూస్తున్నాట్ట. యీ వూళ్ళోనే వున్నాడు తెడ్డివాక గుమస్తాగాడు వాడికివ్వాలని. అతగాడెవరో పదారణాల పచ్చి మూర్ఖుడై వుండాలని బ్యారిష్టరు గారి అభిప్రాయం!

గిరీశం : నాకేమీ పాలుపోవటం లేదోయ్! అంతా Unexpected question paper లా వుంది.

చంచలం: [మరు కనులు మూస్తుంది. తెరలో వ్యాపిటీ త్యాగితో ప్రవేశం. "సొగసు కేళీ మరాళాల చూడవుగా యీ హాయిని" అని కూనిరాగం తీస్తూ గిరీశం, వెంకటేశంను చూసి అక్కడ ఆగుతుంది]

వెంకటేశం: హల్లో! చంచలం నేనిక్కడ ఉన్నానని యెలా తెలిసింది?

గిరీశం: యీవిడేనా నీ స్వప్న సుందరి?

వెంకటేశం: చిత్తం! (చంచలంతో) వీరు మా మాస్టారు యస్. గిరీశంగారు (గిరీశంతో) మిస్ చంచలం ఏ. ఏ. యస్. కాలేజి.

చంచలం గిరీశంలు: (పరస్పర అభివందనాలు)

గిరీశం: ఏమిటీ ఈవిడ పార్వతీశంగారి డాటరా?

వెంకటేశం: అప్పే కాదండీ!

చంచలం: అవునండీ. పార్వతీశంగారు మా నాన్నగారే. మీరు మా నాన్నగార్ని బాగా యెరుగుదురన్నమాట.

గిరీశం: అం యెరక్కేం. మా కాలేజీ వేస్తం పై చదువుకి మీ నాన్నగారు యింగ్లండూ నేను రీసెర్చికి పూనా దెక్కన్ కాలేజీ వెళ్ళాం.

(టెలిఫోన్ గంట గణగణ మోగుతుంది)

గిరీశం: (రిసీవర్ అందుకుని) హల్లో యెక్కణ్ణుంచీ యూనివర్సిటీ ఆస్థాన వైద్యుల ఆఫీసునుంచా? యెవరూ, బుచ్చమ్మా! అంత అర్జంటా. వచ్చేస్తున్నాను (రిసీవరు క్రిందపెట్టి) మీ బుచ్చమ్మక్కయ్య అర్జంటుగా రమ్మంటుందోయ్. కాస్సేపటిలో వచ్చేస్తా. (నిష్క్రమణం)

చంచలం: (వెంకటేశంతో) మీరిక్కడికెలా వచ్చారు?

వెంకటేశం: యీయనే పార్వతీశంగారు మీ నాన్నే. వచ్చాంరా దేవుడా కథంతా అడ్డం తిరగదుగదా.

చంచలం: యేం? కథంతా మా నాన్నగారితోటి చెప్పేశారా?

వెంకటేశం: చెప్పేశాను. ఆయన మీ నాన్నగారన్నది యెరక్క పొరపాటు చేశాను.

చంచలం: కొంప ముంచేశారు. ఇహ, రెండురోజులు ఆగివుంటే .... మన పాచిక బాగా పారేది. (యెల్లుండితో నా మైనరు దాటిపోయేది.

(రుసరుసలాడుతూ కుర్చీలో కూచుంటుంది)

వెంకటేశం: (ఏడుపుగా) యెక్కువ చేసాను. మీ కోపం తీరకుంటే ఇదో యీ బుగ్గను కసిదీరా కొరికెయ్యి (దగ్గరగా వెళ్తాడు)

చంచలం: (బుంగమూతి పెట్టి) చాలెండి పరిహాసాలు, సంతోషిస్తున్నాం తెలివి తేటలకి, మా నాన్నపేరు మీతో చెప్పకపోవటం నాదే పొరపాటు,

వెంకటేశం: అదిగో మీ నాన్నగారు వస్తున్నారు. పరీక్ష చెక్కేసిన మొహంపెట్టి.

చంచలం: ఏం చెయ్యను. (లేచి అటూ యిటూ విసురుగా తిరుగుతుంది)

వెంకటేశం: (దగ్గరగా వెళ్ళి చెవిలో ఏదో వూదుతాడు)

చంచలం: (మొగం తామరపువ్వు అవుతుంది. వెంకటేశం బుగ్గమీద చూపుడు వేలుతో కొట్టి) అలావుంటాలి తెలివితేటలు మీరు అద్దంమాటున వుండండి, నాటకాన్ని నడిపిస్తా.

వెంకటేశం: (నిలువుటద్దం వెనక్కి పోతూ) చంచలం, ఏదీ వొక్క పారి....

చంచలం: (చిరాకు) తర్వాత చెప్తానండి, మీ మొగవాళ్ళ లక్షణమింతే. సమయం దొరికితే చాలు వలపాటకు దిగుతారు.

వెంకటేశం: (లెంపలు వేసికొని) శివ .... రామ పాహిమా (అద్దం వెనకాల దాక్కుంటాడు)

చంచలం: (అద్దం ముందరగుండా వెళ్ళి కురులూ వలువలూ సవరిద్దుకుంటుంది. పార్వతీశం దిగాలుగా ప్రవేశం. అద్దంలో అతని ఆకారం అవుపిస్తుంది. చంచలం గిరుక్కున వెనక్కి తిరిగి చేతులు కానుకుని ఆదుర్దాగా) అదేం నాన్నారూ, అలా వున్నారు? వొంట్లో కులాసాగా లేదన్నారే డాక్టరికి ఫోన్ చెయ్యనా?

(పార్వతీశం విచారంగా పడక్కుర్చీలో కూలబడతాడు. దగ్గరికెళ్ళి వొళ్ళు తడివి చూస్తుంది)

చంచలం: నార్మల్గానే వున్నట్టుంది.

పార్వతీశం: (మండిపడుతూ) అవున్నీ కంతా నార్మల్గా పాంక్షల్గా వుంది.

చంచలం: (దిగ్భ్రమ చెందినట్లు నటిస్తుంది)

పార్వతీశం: నువ్వు నన్ను నలుగురిలో తలెత్తుకు తిరగనీయదల్చుకోలేదా?

చంచలం: (ఆశ్చర్యంతో) అదేం మాటలు నాన్నా!

పార్వతీశం: అబ్బ! ఎంత నంగనాచివే, ఏమీ ఎరగనట్టు నటిస్తావు.

చంచలం: మీ పిదవాట్లు నాన్నా, మీరంటున్నది నాకేం అర్థమవటం లేదు.

పార్వతీశం: అదొహట్టా, నా చావుకి

### చదవేస్తే ....

ఒక తండ్రి, కొడుకునడిగాడు: "నీవు స్కూల్లో ఏంనేర్చుకున్నావురా?" అని. "ఏ బస్ ఎక్కితే ఇంటికి చేరతానో మర్చిపోయానాన్నా" అన్నాట్ట కొడుకు!

### పరాగం

బావ: నీ మాటలు వింటున్నకొద్దీ నోరూరుతున్నదిరా

మరది: అంత రసవంతంగా వున్నాయి కదూ

బావ: చొల్లు కబుర్లకు మొగాన వుమ్మేద్దామని.

విలంగా నువ్వు యెరగనే యెరగవూ? నా పేరు విల్పుతానని యింతముద్దుగా పెంచాను. పెంచినందుకి పెద్దయింద లకే యెవరు పెట్టావు.

చంచలం : అబ్బ, విసిగించక, అదేంటో చెప్పండి నాన్నారూ.

పార్వతీశం : నా నోటిగుండానే చెప్పించాలని వున్నదలా? అదేం వెంకటేశాన్ని పెళ్ళాడతానని కూచున్నావుట?

చంచలం : (క్వెశ్చన్ మార్కు మొహం పెట్టి) వెంకటేశం? యెవరాయన? యెవరు చెప్పారు?

పార్వతీశం : యెవరా, వాడే విన్నవల్లో వేసుకున్నాడు. సాయంగా వాడి మొదట ముక్కకు ముక్క విడిచి వివరిస్తే-యింకా వన్నే బుకాయిస్తున్నావ్?

చంచలం : బుకాయిస్తున్నానా? మీ మీ మనస్సు సరిగ్గా వున్నట్టులేదు. వెంకటేశంగారు నన్ను లవ్ చేశా నన్నారా?

పార్వతీశం : అహా. నువ్వే వాడిపై కన్ను వేశావుట.

చంచలం : నేనా? (విరగబడి నవ్వుతుంది)

పార్వతీశం : ఏమిటా నవ్వు?

చంచలం : (మరింత విగ్గరగా నవ్వుతుంది)

పార్వతీశం : ఏ ఏ టీ. మతిగాని పోయిందా, అలా విరగబడి నవ్వుతా.

చంచలం : (నవ్వాపి) మతిపోయింది నాక్కాదు నాన్నాకూ?

పార్వతీశం : అయితే నాకా? ఏం పొర బడ్డానా? పెద్దా తెలీదూ?

చంచలం : (మొగం ముడిచి) ఆ మాట నే నన్నానా, నాన్నారూ.

పార్వతీశం : అంటున్నావు — అన్నంత పని చేశావ్.

చంచలం : క్షమించాలి నాన్నారూ! ఈ కథంతా చెప్పిన పెద్దమనిషికి మతి పోయింటుంది. లేకుంటే వృత్తి వ్యాపారానికే యింతకథా అల్లుతారా?

పార్వతీశం : ఏమిటే, నువ్వంత మనిషి వన్నుకుని మతిలేనిదాన్నే?

చంచలం : ప్రతిసి వస్తుంది మీకు. మా క్లాసులో చంచలం అనే యింకో అమ్మాయి వుంది. వెంకటేశంగారు దానికోసం తంటాలు పడుతున్నారు కాబోలు చంచలం అనేపేరు విని మీరు నా మీద వృత్తినే పైరపోతున్నారు.

పార్వతీశం : (వెర్రి మొహం పెట్టి) అ....లా....గా....?

చంచలం : మరేమనుకున్నారు. వల్లిబిల్లి లేస్తే కాస్తున్న గాఠ్ఠమ్మాయి ఆ చంచలం.

పార్వతీశం : అమ్మాయి పైకెలా అన్నాదే?

చంచలం : కాసుకు కూతురు పైవాడి. మరి నాకు యెందుకో పైపడి రాలుతుందిగా. యెవరో, అకాశరామన్న ఈ గొడవంతా రాసేవుంటే కాసుత్తా గారు వాళ్ళమ్మాయి-ఈ కిరస్తానీ వేషాలేంటని రెండు బాదుస్తుంటాలు అప్కోర్సాన్ లోకన్నె ర్పా చీవాట్లు పెడుతూ లెంపలాకాము.

పార్వతీశం : (నవ్వుతూ) యిదా సంగతి. హమ్మయ్య! పెద్ద తప్పు పరిస్తా. అయితే ఆ అమ్మాయి మీ క్లాసే మేటేనా?

చంచలం : ఆఁ నాది పాలిటిక్స్ అదది బాఫమేటిక్స్. ఇంతకీ ఈ గొడవ వల్ల కామోసు మీరింత దిగులుగా వుంది.

పార్వతీశం ; దిగాలేంటి. దిక్కు తెలీకుండా వుంటే (తల పైకెత్తి పైకి న్యాన్ పేరుతిప్పి మరీ పడక్కుర్చీలో జేరబడి పేపరు చూస్తూ) వారేయ్ వరేశం లోయ్ వారే వరేశం!

వరేశ్ : (హడావుడిగా ప్రవేశిస్తూ) యెస్సార్.

పార్వతీశం : యివ్వాళ స్పెషల్సు ఏంటి?

వరేశం : బాదంబూర్ ....

పార్వతీశం ; బూరీ ఏంటోయ్.

వరేశం : అమా సార్ బాదంబూరీ, చిప్స్ మసాలా వడయ్ పకోడాయ వట్నీ తెంగాయ్ క్రీమ్ వెజిటబుల్ పులావ్ ....!

పార్వతీశం : ఆగవోయ్ ఆగు దిన్నరుకు వాల్లుగెస్టులు చెప్పు.


వరేశం : నాల్కుదాసార్, చెరి (నిష్క్రమణం)

చంచలం : వాల్లుగెస్టు లెందుకునాన్న?

పార్వతీశం : ఫ్రెండ్సుకి దిన్నరిద్దామని చూస్తున్నాను.

జయశ్రీ సంగ్రామి

సొగసులీనే కనులకు శోభనూర్చే మేటి కాటుక

చంచలం : యిప్పటివరకూ అవన్నీ దుమిత మందరి వచ్చులా?

పార్వతీశం : గిరీశంగారూ!

చంచలం : యాయనేనా?

పార్వతీశం : ఇగ్నొరెన్స్ గిరీశంగారినే యెరగవూ? గొప్ప సంఘసంస్కర్త.

చంచలం : అలాగా! ఆ! ఆంధ్రా బాపూజీ కదా?

పార్వతీశం : అవును. ఆయన పతితిలకం ఇచ్చమ్మ-

చంచలం : యింకా?

పార్వతీశం : వెంకటేశం,

చంచలం : యెవరూ? మా చంచలం మొగుడే?

పార్వతీశం : మొగుడూ? ఆ మూడుముళ్ళూ పడకనే మొగుడేంవిటే?

చంచలం : మూడేం ముప్పయ్యారు ముళ్ళూ పడతయి. మీలాంటి పెద్దలు మధ్యన పడితే!

పార్వతీశం ; అవును, యీ సంబంధం కుదురుస్తావని మాటిచ్చాను,

చంచలం : ఏం మీకంత పట్టింపు?

పార్వతీశం : వెయ్యబద్ధాలాడైనా వొక పెళ్ళి చెయ్యమన్నారు. యెందుకోగాని వెంకటేశం అంటే నాకంతగురి కుదిరింది,

చంచలం : వెయ్యబద్ధాలాడి, వొక అమ్మాయిన్నైనా పాతేస్తారన్న మాట!

పార్వతీశం : (కుర్చీలో జేరబడి పేపర్ మొగాని కిద్దంగాపెట్టి చదవడంలో మునిగిపోతాడు)

చంచలం: (వెంకటేశం దగ్గరకు వెళ్ళి చెవిలో ఏదో వూది పైగిచేస్తుంది

వెంకటేశం: (మెల్లిగా పిల్లిలా గుమ్మం దగ్గరకు వెళ్ళి వెనక్కి తిరిగి చిన్న పొడగ్గు ప్రయోగిస్తాడు.)

పార్వతీశం; (పేపరొంచి తలెత్తిచూసి) రావోయ్ వెయ్యేళ్ళాయుష్షుంయిందాకా నీగూర్చే మాట్లాడుకుంటున్నామ్ రా, కూచో.

చంచలం; (ఏమీ యెరగనట్టు యోగాదిగా చూస్తుంది)

వెంకటేశం: (దిగాలుగా మొగం తేలేసి) వెయ్యేళ్ళెందుకండీ. యింతవరకూ!

పార్వతీశం: పేపర్ మడతపెట్టి అదేంటోయ్ అంత వైరాగ్యం! విలువైన వున్నావ్ కూచో. ఈ అమ్మాయి మా అమ్మాయి చంచలం (చంచలతో) యీయన వెంకటేశం.

వెంకటేశం: (లేనివవ్వు తెచ్చుకున్నట్టు నటించి) నమస్కారమండీ!

చంచలం :(ముసిముసి నవ్వులతో)నమస్తే

వెంకటేశ : మిమ్మల్ని ఎక్కడో చూసి నట్టుందండి.

చంచలం: నేనూ అదే ఆలోచిస్తున్నానండీ స్కాండల్ పాయింట్ దగ్గరో వాలీ గార్డెన్స్‌లోనో మిమ్మల్ని చూసినట్టు గ్నాపకం!

వెంకటేశం: వాలీగార్డెన్స్‌లో చూసివుంటారు, నేనెప్పుడూ స్కాండల్ పాయింటువేపు వెళ్ళలేదండీ.

చంచలం: యూనివర్సిటీ విద్యార్థులు చాలమంది నిధిగా వస్తుంటారులెండి.

పార్వతీశం: నులకా అగ్నిహోత్రావధానులుగారి పేరు విన్నావా? వారమ్మాయి వెంకటేశం గిరీశంగారి తమ్ముడిది. ఆంధ్ర నాటకోత్సవానికి నాతోటి గిరీశంగారి వెంటవచ్చారు. గిరీశంగారే నాకు పరిచయం చేశారు.

వెంకటేశం: చంచలతో మిమ్మల్ని కలుసుకోటం చాలా సంతోషంగా వుందండి యివ్వాళ నిజంగా శుభదినం.

పార్వతీశం; వెదికితే చెప్పమరిచానోయ్ నీ బొహేమియన్ గరల్ మా చంచలం క్లాస్‌మేటేనట! అవునా అమ్మాయ్!

చంచలం: మారూమ్మేటుకూడాను.


వెంకటేశం: మీరు ఏఏయన్‌లో చదూతున్నారా?

చంచలం; ఆ! బియ్యే చదూతున్నానండి

పార్వతీశం: ఆ అమ్మాయి కోసైకాస్తర్లు అనే ఛాదస్తవి దాటరట,

చంచలం: అయినా! అగ్గిరాముడు నాన్నారూ! యిలాటి కథలన్నీ అయనతో పనికిరావు

పార్వతీశం; నువ్వు యిన్ని సాయంగా ఎరిగివున్నట్టు మాట్లాడుతున్నావే



చంచలం: యెరొక్కం మొగ్గ ఉషా వేశ మాయమ్మాయిలెంట వెళ్లెళ్లి వేళ్ళ ఆయనమేనల్లుడోహరు యీ పూళ్ళోనే వున్నాడు కలెక్టరేటులో ఆయనను మరిపెట్టాలని మనలా యనవట్టు.

వెంకటేశం: అయితే, నా ఆశలు నిరాశ లేనా పెట్టూరుస్తారు,

పార్వతీశం: అధైర్య పడకోయ్. ప్రయత్నించు మళ్ళీ ప్రయత్నించు అన్నాడు కవిగారు.

వెంకటేశం: మరి లాభం లేదండి,

పార్వతీశం: అన్నివిధాలా వచ్చజెప్పి చూసాం. కుర్రవాడు బహుయోగ్యుడనీ ఏకాగా బుర్రగా వున్నాడనీ, విశేషమంటి ఆస్తి వుందనీ, బుధజన విధేయుడనీ... ........!

చంచలం: ఆనన్నీనున్నాడె చాలా?

పార్వతీశం: ఏం. యింతకంటె మంచి సంబంధం వుంటుందీ యీసారి మెట్రిక్కు కూర్చుంటాడు పైగా యిది ప్రేమ వ్యవహారమాయె!

చంచలం: యిన్ని లక్షణాలు వుంటే వటుకు కాసురు సరేంటాడు,

పార్వతీశం: ఏం, యెందుకని, ధాదసం గాకపోతే!

చంచలం: పెలుకిదచిన మేనల్లుడోహరు కవిక్కుమన్నాడు దేవన్ దేవలు చెప్పినా కాసర్లు లొంగడు వాత్తి కర్కోటకుడు,

పార్వతీశం: యీ దాంపత్యం దివ్యంగా వుంటుందని చెబుతాం.

గిరీశం: ప్రవేశస్తూ దివ్యంగా వుండదు మరి ఏరికోరి తెద్చుకున్నాక వోహో మామా అల్లుడూ కిబుర్లు చెప్పగుంటున్నట్టుంది,

పార్వతీశం: ఎలక్ట్రిక్ షాక్ తగిలినవాడులా అల్లుడూ! అల్లుడెవరూ?

గిరీశం: ఇంకెవరూ. మా వెంకటేశం!

పార్వతీశం: నా అల్లుడా!

గిరీశం: అహాం కాబోయే అల్లుడు!

పార్వతీశం: గిరీశంగారు పొరబడుతున్నారు!

మేనేజర్ ఫోన్ : 4045.

మీ వ్యాపారాభివృద్ధికి "జయశ్రీ" ఉత్తమసాధనం

నేడే మీ ప్రకటనలు పంపండి

ప్రకటన రేట్లు

ఓపినింగ్ పేజీ 125/— పేజీ 100/— 1/2 పేజీ 60/—

అడ్వర్ టైజుమెంటు మేనేజరు

జయశ్రీ, సచిత్ర మాసపత్రిక, విజయవాడ–2.

గిరీశం: (చంచలంతో) ఏం అమ్మాయ్, యెవరు పొరబడుతుందీ?

పార్వతీశం: మీతోటి యెవరన్నారు!

గిరీశం: గోడలకి చెవులుంటవి, మీ అమ్మాయే నాకో సోయంగా అంది అంతా వినవిషాలున్నా కాలేము. ఏం, యుకసక్కెం చేస్తానుకుంటున్నారా?

పార్వతీశం: మీరు విన్నారా?

గిరీశం: ఆం విన్నాను. యీ నా రెండు చెవులతోటీ with my own ears

పార్వతీశం: చంచలంవేపొకసారీ వెంకటేశం వేపొకసారీ చూస్తాడు)

చంచలం: తలవంచుకుంటుంది

వెంకటేశం: మొహం పక్కకు తిప్పుకుంటాడు

పార్వతీశం: యిదా నాటకం! నలబిల్లి శేషశాస్తుర్లు కూతురు వాకతెప్పిందనీ అమ్మాయి పేరూ చంచలం అనీ....

గిరీశం: నలబిల్లా అసలావూళ్లో శేషశాస్తుర్లనే మానవడే లెడు– అవూయిమా అమ్మ షట్టీల్లు. మిమ్మల్ని కష్టంచాలని అలా చెప్పి వుంటుంది. చంచలంతో ఏమ్మానే చెప్పింది నిజమేనా?

చంచలం: మాటాడదు.

పార్వతీశం: మౌనంగా! పచ్చిమోసం!!

గిరీశం: షేక్స్పియర్ ధోరణిలో యీ యిరవయ్యో శతాబ్దంలో పైప్‌వేట్సుని ఎన్నుకుని ఆదరించడం ప్రేయసీప్రియులవంతు. వారికి సహాయ సామగ్రి తుల్ని ఇవ్వటం సంస్కారమైన మనవంతు అన్నిహంగులూ అమిరాయి మీరు వూ అంటె చాలు!

పార్వతీశం: మౌనం వహిస్తాడు.

గిరీశం: ఆదర్శాన్ని ఆచరణలోనికి అనుసరించాలని యిందాక మీరే అన్నారు అన్నివిధాలా దివ్యమైన సంబంధం! ఏమంటారు?

పార్వతీశం: (ఆలోచనలో నిమగ్నం)

గిరీశం: కూతుళ్ళని ఏ తండ్రయినా ఎగిరి గంతేసి పిలిచి పిల్లనిస్తాడు కించిత్తు తెలివున్న వాడెవడైనా మహారాజులా వొప్పుకుంటాడు పార్వతీశంగారి వాక్యాల్ని అప్పగిస్తాడు.

పార్వతీశం: ప్రశ్నకి. ఆన్సర్ తెలియని స్టూడెంటు మొహంలా వుంటాడు,

గిరీశం: అమ్మాయి మైనరని....

వెంకటేశం: (గిరీశంచెవిలో ఏదో అంటాడు.

గిరీశం: సెప్లెండిడ్! అమ్మాయికి రెండ్రోజుల్లో మేజరు వెళుతుందిట. బహుసొగసైన సమ్మేళనం అసైన మీ యిష్టం!

పార్వతీశం: మీరంతా కలిపి నన్ను ఫూల్ని చేశారు!

గిరీశం: యింత మాటన్నారూ. అబ్బా! యిప్పటికి తుపాను వెలిసింది (చంచలం వెంకటేశాం మొహాలు ఓగావవ్వుతో చిందులాడుతయి హోటెలు మెనులో.... పెళ్ళిచేసుకుని యిలు చూచుకొన్న.... అనేపాట మొదటి చరణం వినిపిస్తూవుండగా నవిలా వంగా తెర!)